మట్టి వినాయకుడిని పూజిద్దాం

మార్కాపురం టౌన్: మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సుమారు 1000 మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు అందచేశారు. రంగులతో తయారుచేసిన విగ్రహాల వలన పర్యావరణ కాలుష్యం జరుగుతుందన్నారు. మాజీ కౌన్సిలర్ చైర్మన్ సతీమణి లీలావతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలందరూ మట్టి విఘ్నేశ్వరుడిని పూజించాలని బీజేపీ ఇన్చార్జి పీవీ కృష్ణారావు కోరారు. ఆదివారం ఉదయం ఆయన సుమారు 200 మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు అందించారు. ప్రధాని మోదీ జన్మదినాన్ని పుష్కరించుకుని చెన్నకేశవ, అంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. నాయకులు బొంతల కృష్ణ, పైడిమర్రి శ్రీనివాసరావు, శాసనాల సరోజినీ, మద్దెల లక్ష్మి, రమణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: పలు చోట్ల మట్టి వినాయకుడి విగ్రహాలను ఆదివారం ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే 5 వేల మట్టి వినాయకుడి విగ్రహాలను అభయాంజనేయస్వామి ఆలయం, రాచర్లరోడ్డులోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, విశ్వభారతిస్కూల్, నగర పంచాయతీకార్యాలయం, వేణుగోపాల స్వామి ఆలయం, రాచర్లమండల కేంద్రంలోని రామాలయం, కొమరోలు మండల కేంద్రం శివాలయం, వంటి ప్రాంతాల్లో పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. రిటైర్డ్ డీఎస్పీ బాలాజీనాయక్, ఆలయ కమిటీ నిర్వాహకులు యర్రారెడ్డి, ఓ.వెంకటయ్య పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలే మిన్న

కొనకనమిట్ల: వినాయక చవితి ఏర్పాట్లు పూర్తిచేశారు. మట్టి గణపతులు వాడితే పర్యావరణం కాలుష్యం కాకుండా ఉంటుందని గొట్లగట్టు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి గణపతులను తయారు చేశారు. వాటికి కాగితపు పూలతో అలంకరించి గణనాథులను తీర్చిదిద్దారు.


కొనకనమిట్ల: కేజీబీవీలో మట్టితో చేస్తున్న విగ్రహాలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని గణేష్‌నగర్, రాజానగర్, నల్లబండబజారు, కొంగలవీడు రోడ్డు, మెయిన్ బజారు తదితర ప్రాంతాల్లో వినాయకుడి మండపాలకు భక్తులు ఆదివారం అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసుల అనుమతులతో మొత్తం 52 ప్రాంతాలల్లో ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మండపాల వద్ద అల్లర్లకు పాల్పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.

ముండ్లమూరు: వినాయక చవితి సందర్భంగా విగ్రహాల ఏర్పాటు విషయంలో ఉత్సవ కమిటీ సభ్యులు సమయమనం పాటించాలని ఎస్సై యూవీ కృష్ణయ్య అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం సాయంత్రం విగ్రహాల ఏర్పాటు కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. నిబంధనలు అతిక్రమించినా విద్యుత్ చౌర్యానికి పాల్పడినా కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఏఈ ఇస్మానియేల్‌బాబు, ఏఎస్సై పవన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కొమరోలు: మట్టి వినాయక ప్రతిమలను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని త్రిపురాంతకేశ్వరస్వామి దేవాలయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలోని గోపాలునిపల్లె గ్రామంలో వెలసిన త్రిపురాంతకేశ్వర స్వామి దేవాలయంలో గిద్దలూరు దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో 500 మందికి ఆదివారం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను అందించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలను, విగ్రహాలను వాడడం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. పొట్టి సుబ్బారావు, ఆంజనేయులు, శివనారాయణ పాల్గొన్నారు.

దర్శి: వినాయక చవితి మండపాలకు పోలీసు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని డీఎస్పీ అశోక్‌వర్ధన్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం పలువురికి అవగాహన కల్పించారు.

తర్లుపాడు: మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండలపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై వి. సుధాకర్ తెలిపారు. నిమజ్జనం ఎప్పుడు చేస్తారో సమాచారం అందించాలన్నారు.


కొమరోలు : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఆలయ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి


గిద్దలూరు: మట్టి వినాయకుడి విగ్రహాలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు


మార్కాపురం: మట్టి వినాయకుని ప్రతిమలు అందిస్తున్న చైర్మన్ దంపతులు

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

ఇద్దరు మహిళలకు గాయాలు

ముండ్లమూరు: మండలంలోని వేముల బండ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇరువురు మహిళలకు గాయాలయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం ముండ్లమూరు, మక్కిన వారినవారి పాలెం గ్రామాలకు చెందిన నందిని, నాగలక్ష్మి ద్విచక్ర వాహనంపై వస్తుండగా వేముల బండ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడ్డారు. 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మెడికల్ ప్రెసిడెంట్‌గా దివాన్ బాషా

కొమరోలు: మెడికల్ అసోసియేషన్ మండలాధ్యక్షునిగా షేక్ దివాన్‌భాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు అతిథి గృహంలో ఆదివారం మండల మెడికల్ అసోసియేషన్ ఎన్నికను నిర్వహించారు. కార్యదర్శిగా రంగస్వామి, మండల ట్రెజరీగా వెంకటరత్నంను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోండి


జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


కేపీ నాగార్జున రెడ్డి, ఎమ్మెల్యే


ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


జంకె వెంకటరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు


దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

మార్కాపురం: వినాయక చవితి పండగను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి నియోజకవర్గ ప్రజలకు సూచించారు. పండగ శుభాకాంక్షలు తెలిపారు.

బూచేపల్లి వినాయకచవితి శుభాకాంక్షలు

దర్శి: వినాయక చవితి పండగ పురస్కరించుకుని దర్శి జెడ్పీటీసీ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని రైతులు, ప్రజలు, కార్మికులు, కర్షకులంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే శుభాకాంక్షలు

దర్శి: వినాయకచవితి సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రజలంతా వినాయకుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

శ్రీనివాసరావుకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నివాళి

ముండ్లమూరు: స్థానిక వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బేతపూడి శ్రీనివాసరావు మృత దేహానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ నివాళులర్పించారు. బేతపూడి శ్రీనివాసరావు ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. కుటుంబ సభ్యులు ఆమె ఓదార్చారు. జెడ్పీటీసీ తాతాపూడి రత్నరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు సూదిదేవర అంజయ్య, మేకల వెంకటేశ్వరరెడ్డి, తదితరులున్నారు.


శ్రీనివాసరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

కొనకనమిట్ల: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 73వ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం కొనకనమిట్లలో స్థానిక బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి ప్రధానమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొనకనమిట్ల రామదూత క్షేత్రంలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిలారి శ్రీనివాసరావు, భరత్‌రెడ్డి, కేవీఆర్, ఈశ్వరరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మిరెడ్డి, నరసయ్య పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 73వ జన్మదిన వేడుకలను స్థానిక సంజీవని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆయన రాజకీయ జీవిత విశేషాలను గురించి వివరించారు. వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. రామాంజనేయులు, చంద్రమోహన్, సాయిచరణ్, మారుతి, కాసులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్, హాకీ పోటీలకు గురుకుల విద్యార్థులు

యర్రగొండపాలెం: రాష్ట్ర స్థాయిలో జరిగే అథ్లెటిక్, హాకీ పోటీలకు స్థానిక గిరిజన గురుకుల స్పోర్ట్స్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల సింగరాయకొండలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్ 16 పోటీల్లో శివకుమార్ నాయక్, వాగ్య నాయక్, అంజిబాబు నాయక్, మైనంపాడులో జరిగిన హాకీ అండర్ 17 పోటీల్లో మహేంద్ర నాయక్, అంజి నాయక్‌లు తమ సత్తాచాటి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని దక్కించుకున్నారు. ఈ మేరకు ఆదివారం వారిని స్కూల్ హెచ్‌ఎం చిట్టిబాబు, సూపరింటెండెంట్ మాల్యాద్రి, పీడీ బ్రహ్మ నాయక్, పీఈటీ జ్యోతి, అథ్లెటిక్ కోచ్ రాజు నాయక్, హాకీ కోచ్ అంజన్ కుమార్ అభినందించారు.


రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే విద్యార్థులతో స్కూల్ సిబ్బంది

ఉత్తమ సమాజ నిర్మాణమే 'మానవత' ధ్యేయం

పొదిలి: ఉత్తమ సమాజ నిర్మాణం కోసం మానవత స్వచ్ఛంద సంస్థ పాటుపడుతుందని వ్యవస్థాపక అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక మంజునాథ కల్యాణ మండపంలో ఆదివారం సభ్యుల ప్రమాణం, సమాజ సేవకులకు సన్మాన కార్యక్రమాలు జరిగాయి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంస్థలో సభ్యత్వం తీసుకునే వారు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఫ్రెండ్స్ ఫర్ ఎవర్ టీమ్ సభ్యులను, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్‌ను ఘనంగా సన్మానించారు. కల్లం వెంకట సుబ్బారెడ్డి, గునుపూడి భాస్కర్, కె.యల్లమందారెడ్డి జి.శ్రీనివాసులు, వై.వెంకటేశ్వరరెడ్డి, జేసీ సుబ్బారావు, మాకినేని రమణయ్య, మువ్వల పార్థసారధి, జి.చెన్నారెడ్డి, కంకణాల రమేష్, శామంతపూడి నాగేశ్వరరావు, బండి అశోక్, ధర్నాసి రామారావు, సోమిశెట్టి చిరంజీవి, గూడూరి వినోద్ పాల్గొన్నారు.

జార్జి ఆశయాలు కొనసాగిస్తాం


నివాళులర్పిస్తున్న మంత్రి డాక్టర్ సురేష్

మార్కాపురం: విద్యావేత్త డాక్టర్ శామ్యూల్ జార్జి ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చెప్పారు. ఆదివారం డాక్టర్ సామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో జార్జి స్మృతి 2023 కార్యక్రమంలో మంత్రి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక దృక్పథంతోనే తమ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిచటం జరుగుతుందన్నారు. తన తండ్రి డాక్టర్ శామ్యూల్ జార్జి జిల్లాలో మొట్టమొదటి ఇంజినీరింగ్ కళాశాలను, జిల్లాలో రెండో ఫార్మసీ కళాశాలను మార్కాపురంలో స్థాపించి పశ్చిమ ప్రకాశంలో విద్యాకుసు మాలను వికసింపజేశారన్నారు. విద్యను ప్రోత్సహిస్తున్నవారే వరైనా ప్రజల మన్ననలు పొందుతారన్నారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

ఘన నివాళి

జార్జి కాంస్య విగ్రహానికి, జార్జి ఘాట్‌కు ఇన్‌కంట్యాక్స్ అధికారి విజయలక్ష్మి, జార్జ్ కళాశాల డైరెక్టర్ విశాల్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజబాబు, డీన్ మస్తానయ్య, డానియల్, కళాశాల సిబ్బంది నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు వరంగల్ ఎన్ఐటీకి చెందిన ప్రొఫెసర్ ఆనందరాజ్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సంస్థలో పని చేస్తున్న 40 మంది మహిళలకు మంత్రి సురేష్ సతీమణి విజయలక్ష్మి చీరెలను పంపిణీ చేశారు. విశాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మానవతా సంస్థకు బాడీ ఫ్రీజర్ వితరణ

గిద్దలూరు రూరల్: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు చిలకల లక్ష్మీరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు చిలకల నిరంజన్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి రూ.75 వేల విలువ గల బాడీ ఫ్రీజర్‌ను ఆదివారం బహూకరించారు. గిద్దలూరు ప్రాంతంలో ఎవరైనా చనిపోతే భౌతిక దేహాలను నిల్వ ఉంచేందుకు వీలుంటుందని తెలిపారు. దాతలను వారు ప్రత్యేకంగా అభినందించారు. గుల్లా రామక్రిష్ణారెడ్డి, గంజి వీరయ్య, రవీంద్రారెడ్డి, శివారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

అక్కచెరువులో ఇరువర్గాల మధ్య ఘర్షణ

పొదిలి రూరల్: మండలంలోని అక్కచెరువులో వైఎస్సార్ సీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వినాయక చవితి సందర్భంగా వైఎస్సార్‌సీపీ వారు ఓ వీధిలో వినాయక బొమ్మ ఏర్పాటు చేసుకున్నారు. అదే వీధిలో టీడీపీ వారు విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొని పోతూ గూలాంలు చల్లుకుంటూ రెచ్చగొట్టారు. ఇరువర్గాల మధ్య తోపులాటలో సుబ్బారెడ్డి, పెద్దనరసింహంకు గాయాలయ్యాయి. పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు.

నైతిక విలువలు, క్రమశిక్షణ అవసరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు


మార్కాపురం టౌన్: విద్యార్థులు నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే ఉత్సవం చైర్మన్ కె. గుండారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్స్ ఎన్‌వీ సత్యనారాయణ, జీవీ నారాయణరెడ్డి, సలహాదారు శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి శ్రీరామిరెడ్డి, రామకృష్ణ, బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెన్నకేశవస్వామి ఆలయాన్ని సందర్శించండి

మార్కాపురం: మండల కేంద్రంలో.. నాలుగు యుగాల్లో చరిత్ర ప్రసిద్ధి పొందిన లక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులను పరిశీలించాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చిన్నజీయర్ స్వామిని కోరారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌కు దేవస్థానం పాలకమండలి కమిటీతో వెళ్లి స్వామివారి ఆశీస్సులు తీసుకొని ఆలయ అభివృద్ధిపై చర్చించారు. ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు, ఈఓ గొలమారి శ్రీనివాసరెడ్డి, సభ్యులు సుజాత అర్జునరావు, మహలక్ష్మీ చెన్నకేశవులు, తిరుపతయ్య, భూదేవీ పుల్లారెడ్డి, మల్లీశ్వరి శ్రీనివాసులు, ప్రధాన అర్చకులు అప్పనాచార్యులు, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి పలువురు అర్చకులు, సిబ్బంది ఉన్నారు. అనంతరం చిన్నజీయర్ స్వామి ఎమ్మెల్యే కేపీ దంపతులకు ఆశీస్సులు అందజేశారు.


చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకుంటున్న ఎమ్మెల్యే కేపీ దంపతులు

భక్తి శ్రద్ధలతో విశ్వకర్మ జయంతి


విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు


విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసిన జంకె

కురిచేడు: విశ్వకర్మ జయంతి వేడుకలు మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక దర్శి రోడ్డులోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరిగింది. విశ్వకర్మ పతాకాన్ని ఎగురవేశారు. విశ్వకర్మ, గాయత్రిమాత, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శివపార్వతుల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు.

పొదిలి: స్థానిక విరాట్‌నగర్‌లోని శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ఆదివారం విశ్వకర్మ భగవాన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జండాను ఆవిష్కరించారు. వినుకొండ శ్యామల, మల్లిఖార్జున్, నిమ్మల సూర్యం, ఈదుమూడి కోటయ్య, పి.బాలబ్రహ్మాచారి, కళ్యాణ్, రాచర్ల శేఖర్ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆదివారం విశ్వకర్మ భగవానుడి జయంతి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని విశ్వకర్మ భగవానుడి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సృష్టికి ప్రతి సృష్టిని సృష్టించగల అపర బ్రహ్మ విశ్వకర్మ అని కొనియాడారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, రంగాచారి, దత్తాచారి, వీరబ్రహ్మాచారి, వీరభద్రాచారి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పూల మాలలు వేసిన జంకె వెంకటరెడ్డి

మార్కాపురం: పట్టణంలో ఆదివారం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. విశ్వకర్మ విరాట పురుషుడని, సదా పూజ్యనీయుడని జంకె అన్నారు. నాయకులు మందడి మహేశ్వర్‌రెడ్డి, సీహెచ్ రమణారెడ్డి, ఒంటిద్దు రామకృష్ణారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో కూడా నిర్వహించారు.